



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 176

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

గురువారం 23 నవంబరు 2023


# సత్య సాయి బాబా సేవలు అందరికీ ఆదర్శనీయం

- ఘనంగా సత్యసాయి డీమ్డ్ యూనివర్సిటీ 42వ స్నాతకోత్సవం
- ముఖ్య, గౌరవ అతిథులుగా భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము , రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు
- 98 వ బాబా జయంతి వేడుకల్లో భాగంగా పుట్టపర్తి పర్యటన








**పుట్టపర్తి,కలంకౌంటర్ :** మానవసేవే మాధవసేవ అని బోధించిన శ్రీ సత్య సాయి సేవలు అందరికీ ఆదర్శనీయమని భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పేర్కొన్నారు. బుధవారం ప్రశాంతి నిలయంలోని సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్ లో శ్రీ సత్య సాయి బాబా యూనివర్సిటీ 42 వ స్నాతకోత్సవంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథి గా హాజరవ్వగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథి గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లర్నింగ్ (ఎస్.ఎస్.ఎస్. ఐ.హెచ్ ఎల్) ఛాన్స్.లర్ కే చక్రవర్తి రిటైర్ ఐఏఎస్, వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ బి రాఘవేంద్ర ప్రసాద్, రాష్ట్ర మహిళా, పిల్లలు, వికలాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ మంత్రి కె.వి ఉష శ్రీ చరణ్, సత్యసాయి సెంటర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఎస్ ఎస్ నాగానంద్ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ పుట్టపర్తిలో శ్రీసత్యసాయి 98వ జయంతి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.నేడు భగవాన్ సత్య సాయి బాబా సమాధిని దర్శించే సౌభాగ్యం కలిగిందన్నారు. ప్రశాంతి అనగా ఆధ్యాత్మిక శాంతి అని అన్నారు. సదా సత్యం పలకాలని, సదా ధర్మాన్ని ఆచరించాలన్న బాబా వాక్కులను నిజ జీవితంలో అలవరుచుకొని విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. భగవాన్ సత్యసాయిబాబా తాను బోధించిన మానవతా విలువలు, ఆధ్యాత్మికత కలగలిపి ఆధునిక విజ్ఞానాన్ని అందించేందుకు చక్కటి విద్యా వ్యవస్థను నెలకొల్పారన్నారు. మనమందరం ఆధ్యాత్మిక చింతన ,కరుణ,పరోపకారం కలిగి సత్యసాయిబాబా అడుగుజాడల్లో నడవాలన్నారు. సత్యసాయి భారతీయ విద్యావిధానంలో అనాదిగా అమలవుతున్న గురుకుల విద్యా విధానానికి మెరుగులుదిద్దుతూ,

- 3లో

# గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన సీఎం వైఎస్ జగన్



**మంగళగిరి,కలంకౌంటర్ :** గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైన సీఎం వైఎస్ జగన్ మంగళగిరి సి.కె. కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుకలో వధువు రేష్మా ప్రియాంక, వరుడు అమోఘ్ సతీష్ గుత్తేదార్‌లను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి.

# మెడికోల దాడులు చూశాక భయమేస్తోంది

- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్



**అమరావతి,కలంకౌంటర్ :** ప్రజల ఆరోగ్యాలు కాపాడే భావి డాక్టర్లు గంజాయికి బానిసలై ఉన్మాదులుగా మారి కొట్టుకుని ఆస్పత్రిలో పేషెంట్లు అయ్యారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీలు డ్రగ్స్ అడ్డాలుగా మారాయని ఆరోపించారు. మత్తుకు బానిసైన కొంతమంది మెడికోల హింసాప్రవర్తన చూశాక రాష్ట్రంలో పరిస్థితిపై భయమేస్తోందన్నారు. స్కూల్లో విద్యార్థులు గంజాయికి బానిసలు కావడం యువగళం పాదయాత్రలో చూశానని చెప్పారు. ఈ క్రమంలో యువత భవిత నాశనం అవుతుందనే ఆందోళనతో ఏపీలో డ్రగ్స్ దందాలను కట్టడి చేయాలని గతంలో ప్రధానికి లేఖ రాసినట్లు తెలిపారు. అయినా ఏపీలో గంజాయి తీవ్రత తగ్గలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్ వద్దని చెప్పాల్సిన కొంతమంది వైద్య విద్యార్థులే డ్రగ్స్‌కు బానిసలయ్యారంటే ఇది చాలా ఘోరమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలకులు పట్టించుకోరని, ఇక ప్రజలే డ్రగ్స్ మహమ్మారిపై యుద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పిల్లలు మత్తుకి బానిసలు కాకుండా కాపాడుకుందామని నారా లోకేశ్ పిలుపునిచ్చారు.






# చంద్ర కుటుంబానికి ఏపీఎంపీఏ నాయకుల ఆధ్వర్యంలో రూ.21వేలు ఆర్థిక సహాయం



**చల్లపల్లి,కలంకౌంటర్ :** ఆర్థిక ఇబ్బందులతో చల్లపల్లి సిటీ కేబుల్ జర్నలిస్ట్ కళ్లేపల్లి చంద్ర ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో అతని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏపీఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకటరమణ, జిల్లా ఇంచార్జి అల్లాడ ఆంజనేయులు, గుడివాడ ప్రెస్ క్లబ్ కార్యనిర్వాహక కార్యదర్శి తలశిల నాగేశ్వరరావు చల్లపల్లి వచ్చి చంద్ర కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్ర కుటుంబానికి తమ యూనియన్ తరపున రూ.21వేలు ఆర్థిక సహాయాన్ని చంద్ర పిల్లలు హేమంత్, హరిణిలకు అందచేశారు. చంద్ర చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ప్రభుత్వం ఆదుకోవాలి..** చంద్ర కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని శ్రీరామ్ యాదవ్ డిమాండ్ చేశారు. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల నుంచి బయట పడేందుకు రూ.10లక్షలు ఎక్స్ గ్రేషియా, చంద్ర భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇంటి స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు కట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. చంద్ర కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో పాటు తమ డిమాండ్లు నెరవేర్చే వరకూ ఏపీఎంపీఏ తరపున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎంపీఏ నాయకులు తాతినేని లీలాకృష్ణ, ఉప్పాల మోహనకృష్ణ, చల్లపల్లి విలేకరులు కుంపటి బాబూరావు, షేక్ ఎజాజ్ అహమద్, నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ఎండీ.ఏ.కే.జిలాని పాల్గొన్నారు.

# 26 నుంచి సింహాచలంలో నరసింహ దీక్షలు



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** నరసింహ స్వామి దీక్షలకు సింహాచలం దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నెల 26 నుండి జనవరి 6 వరకు 32 రోజుల పాటు నరసింహ దీక్షలు జరగనున్నాయి. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సింహాచలం దేవస్థానం ఏర్పాట్లు చేసింది. మాలధారణ చేసే భక్తులకు తులసిమాల, స్వామివారి ప్రతిమ ఉచితంగా అందజేయనుంది. ఈనెల 27న కార్తికమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకుని వరాహ పుష్కరిణి వద్ద గంగాహారతి ఇవ్వనున్నారు. గంగాహారతి లో పాల్గొనే భక్తులకు ఆవు పేడతో తయారు చేసిన ప్రమిదలు, నూనె, ప్రసాదాన్ని ఉచితంగా అందజేయనున్నారు. అప్పన్న భక్తులు సూచనలు, సలహాలు ఇవ్వడానికి వాట్సాప్ నంబరు 93987 34612ను దేవస్థానం ఇచ్చింది.

# రోడ్లు వేశాం.. రోడ్డున పడ్డాం : విజయవాడలో గుత్తేదారుల ఆవేదన



**విజయవాడ,కలంకౌంటర్ :** పెండింగ్ బిల్లులు చెల్లించాలని విజయవాడలో 26 జిల్లాలకు చెందిన గుత్తేదారులు ఆందోళన చేపట్టారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గుత్తేదారులు ఆందోళన చేపట్టారు. గుత్తేదారులకు రాష్ట్ర బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మద్దతు తెలిపారు. పులివెందుల, డోన్ నియోజకవర్గాల్లోనే బిల్లుల చెల్లింపు సరికాదన్నారు. ఆర్థికశాఖ అధికారి సత్యం చెప్పేవన్నీ అసత్యాలేనని మండిపడ్డారు. గుత్తేదారులను రక్షించాలి అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. రోడ్లు వేశాం.. రోడ్డున పడ్డాం..అంటూ గుత్తేదారుల ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆస్తులు అమ్ముకుని, అప్పులు చేసి పనులు చేశామని గుత్తేదారులు వివరించారు. చేసిన అభివృద్ధి పనులకు వరుస క్రమంలో బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు.

# అర్ధనారీశ్వర స్వామికి అభిషేకం



**మచిలీపట్నం కల్చరల్, కలంకౌంటర్ :** స్థానిక బుట్టాయిపేట చిట్టి పిళ్ళారయ్య స్వామి ఆలయంలో కొలువై ఉన్న అర్ధనారీశ్వర స్వామికి బుధవారం మహా రుద్రాభిషేకం జరిగింది. పరమశివునికి ప్రీతికరమైన కార్తీకమాసం సందర్భంగా ఉదయం విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఘనపాఠి ఆధ్వర్యంలో గణపతి పూజ, మహన్యాస పారాయణ, సహస్ర లింగార్చన, శ్రీ లక్ష్మీ గణపతి హోమం, శ్రీ రుద్ర హోమం, పూర్ణాహుతి జరిగాయి. రాత్రి దీపోత్సవం, మహా మంగళహారతి నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్ ఏజెంట్‌లా పొన్నవోలు మాట్లాడుతున్నారు

- మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు



**గుంటూరు,కలంకౌంటర్ :** టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ ఇచ్చి హైకోర్టు పరిధి దాటిందన్న అదనపు అడ్వకేట్ జనరల్ (ఏఏజీ) పొన్నవోలు సుధాకర్ రెడ్డి వ్యాఖ్యలపై ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మండిపడ్డారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కిల్ కేసులో చంద్రబాబు మినహా మిగతా వారంతా బయటే ఉన్నారన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. పొన్నవోలు ఏఏజీలా కాకుండా జగన్‌మోహన్‌రెడ్డి ఏజెంట్‌లా మాట్లాడారని విమర్శించారు. చంద్రబాబుకు బెయిల్ రావడాన్ని వైసీపీ నేతలు సహించలేకపోతున్నారు. ఎఫ్‌ఐఆర్ నమోదైన 22 నెలల తర్వాత కేసులో చంద్రబాబు పేరు చేర్చి అరెస్టు చేశారు. అవినీతికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవని హైకోర్టు చెప్పింది. సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగలడం ఖాయం. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేలా ప్రభుత్వం వైఖరి ఉంది. హైదరాబాద్, దిల్లీలో ప్రెస్‌మీట్ పెట్టే హక్కు ఏఏజీకి, సీఐడీకి లేదు. డేటా చౌర్యం గురించి సజ్జల మాట్లాడిన మాటలు దొంగే దొంగ అన్నట్లుగా ఉంది. బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ' పథకం గురించి ప్రజలకు వివరిస్తే డేటా చౌర్యమా? వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం చేస్తుంది డేటా చౌర్యం అని నక్కా ఆనంద్‌బాబు ఆరోపించారు. చంద్రబాబు బెయిల్‌పై ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లడం హాస్యాస్పదమని, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసేలా సర్కార్ వ్యవహరిస్తోందని నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. సుప్రీంకోర్టులో కూడా ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగలటం ఖాయమన్నారు. పొన్నవోలు ఏఏజీలా కాకుండా జగన్మోహన్ రెడ్డి ఏజెంట్‌లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వాదనల్లో పస లేదని హైకోర్టు గుర్తించి బెయిల్ ఇచ్చిందన్నారు. గతంలో అదనపు అడ్వకేట్ జనరల్ ఎవరూ మీడియా ముందు మాట్లాడలేదని, హైదరాబాద్, ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టే హక్కు మీకు లేదని అన్నారు. నాసిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీస్తున్న జగన్ ప్రభుత్వం చంద్రబాబుపై మద్యం లైసెన్సుల కేసు పెట్టిందని, ఉచిత ఇసుక విధానంపై కేసు పెట్టిందని నక్కా ఆనంద్ బాబు ఫైర్ అయ్యారు.

# రానున్న రోజుల్లో బీసీ లకు మరింత సంక్షేమం

- సామాజిక న్యాయంలో సీఎం జగన్ దేశానికే ఆదర్శం
- చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు
- దేశమంతా సీఎం జగన్ నిర్ణయాలను మెచ్చుకుంటున్నారు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



**గుంటూరు,కలంకౌంటర్ :** సీఎం జగన్ కుల గణన నిర్ణయం హర్షణీయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. బుధవారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ దేశమంతా సీఎం జగన్ నిర్ణయాలను మెచ్చుకుంటున్నారని, రానున్న రోజుల్లో ఇంకా మరింత సంక్షేమం బీసీలకు అందుతుందన్నారు. చరిత్రలో సీఎం జగన్ పేరు చిరస్థాయిగా ఉంటుంది. గుడిసెలో ఉండేవారు సైతం డాక్టర్లు, ఇంజనీర్లు అవుతున్నారు. పిల్లల చదువులతో కుటుంబాల జీవితాలు మారిపోతున్నాయి. విదేశాలలో మన వాళ్లు ఎక్కడ చూసినా కనిపిస్తున్నారు. జగన్ చేపట్టినన్ని సంస్కరణలు మరెవరూ చేయలేదు. చంద్రబాబు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. సరైన పదవులు కూడా ఇవకుండా మమ్మల్ని అవమానపరిచారు. ఏ రాష్ట్రం వెళ్లినా ఏపీ గురించి, జగన్ గొప్పగా చెప్పుకుంటున్నారని కృష్ణయ్య పేర్కొన్నారు. లోటు బడ్జెట్ ఉన్నా మెరుగైన సంక్షేమం అందిస్తున్నది జగన్ మాత్రమే. ఇతర నాయకులు జనాన్ని ఓటర్లుగా మాత్రమే చూస్తారు. జగన్ మాత్రమే తమ కుటుంబ సభ్యులుగా చూస్తారు. అందుకే వారందరికీ మేలు చేస్తున్నారు. కులాల లెక్కలు తీయటం వలన రిజర్వేషన్లు పెరుగుతాయి. పదవులు ఇంకా పెరుగుతాయి. బీసీల నాయకత్వం జగన్ హయాంలో బాగా పెరిగింది. కులాల లెక్కలు తీయటానికి పాలకులు భయపడతారు. కానీ సీఎం జగన్ ఎంతో ధైర్యంగా ఆ పని చేస్తున్నారు. 18 మందికి ఎమ్మెల్సీలు ఇస్తే అందులో 11మంది బీసీలకే ఇచ్చారు. బస్సుయాత్రలకు జనం నుండి విశేష స్పందన లభిస్తోంది. బీసీల అభ్యున్నతికి జగన్ చేస్తున్న సహాయం మరువలేనిదని కృష్ణయ్య కొనియాడారు.

# చిరు వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది మల్లు నందిని



**మధిర,కలంకౌంటర్ :** చిరు వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతీమణి నందిని అన్నారు.మధిర మున్సిపాలిటీలో సుమారు 200 మంది చిరు వ్యాపారుల జీవితాలను ఛిద్రం చేసింది టిఆర్ఎస్ పార్టీ అని ఈరోజు చిరు వ్యాపారులు బ్రతుకులు రోడ్డు పాలయ్యాయని ఆమె ముందు వాపోయారు. మధిర మున్సిపాలిటీలో రోడ్డు పక్కన బడ్డీకొట్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల దుకాణాలను కమల్ రాజ్ ఆదేశాలతో మున్సిపాలిటీ సిబ్బంది నిర్దాక్షిణ్యంగా తీసివేశారని దానితో మా బ్రతుకులు రోడ్డుపాలయ్యాయని మా పిల్లల భవిష్యత్తు నాశనం చేశారని చిరు వ్యాపారులు కన్నీరు మున్నీరుగా విలపించారు.టిఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలంటే భట్టి విక్రమార్క మధిరలో గెలవాలని వారికే మా మద్దతిస్తామని మీరు గెలిచిన తర్వాత మా బ్రతుకుల్లో వెలుగులు నింపాలని వారు కోరారు. ఈ సందర్భంగా మల్లు నందినివిక్రమార్క మాట్లాడుతూ తప్పనిసరిగా చిరు వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ మల్లు భట్టి విక్రమార్క అండగా ఉంటారని మీరు అధైర్య పడవద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు.ఈనెల 30న జరిగే మధిర అసెంబ్లీ ఎన్నికల్లో "హస్తం" గుర్తుపై ఓటేసి భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు,టిడిపి,సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం



**మధిర,కలంకౌంటర్ :** కారు గుర్తుపై ఓటేసి శాసనసభ్యునిగా ఒక్క అవకాశం ఇవ్వాలని తద్వారా అండగా నిలబడి మధిర నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ అభ్యర్థి లింగాల కమల్ రాజు ఓటర్లను కోరారు. బుధవారం ఉదయం మధిర మండలం రాయపట్నం, దేశినేనిపాలెం గ్రామాల్లో రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర ప్రజల ఓట్లతో గెలిచి ఇక్కడ అభివృద్ధిని, ప్రజల సమస్యలను మరిచిపోయిన భట్టి విక్రమార్క కి ప్రజలందరూ ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. నిన్న జరిగిన ప్రజా ఆశీర్వాద సభతో భట్టి విక్రమార్క ఓటమి ఖాయమైందన్నారు .కారు గుర్తుపై ఓటేసి గెలిపిస్తే చింతకాని మండలం తరహా మిగిలిన అన్ని మండలాల్లో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తామని తెలిపారు. మధిర మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం అన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు ప్రతి ఇంటికి అందించిన కేసీఆర్ గారికి ఓటు వేసి మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న చద్ది కార్యక్రమంలో వేలాదిగా స్వాములు..







**బాపట్ల, కలంకౌంటర్ :** పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన రోజు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి స్వాములకు చద్ది ఏర్పాటు చేశారు సుబ్బారావు గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలధారణ నియమనిష్టలతో 41 రోజులు నియమాలతో పూర్తి చేయాలని తదుపరి మాత్రమే ఇరుముడిని కట్టుకొని సన్నిధానానికి వెళ్ళాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అయ్యప్ప లందరూ ఒకే కుటుంబంగా ఉండాలని ఈరోజు ఈ దేవస్థానంలో ఎంతోమంది అయ్యప్పలకు చద్ది కార్యక్రమం ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ వారి కుటుంబాన్ని అయ్యప్ప స్వామి ఎల్లవేళలా చల్లగా చూడాలని సుబ్బారావు గురుస్వామి అన్నారు. పట్టణంలోని శారదాపురి కాలనీలో సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం జరిగింది 18వ పడి స్వామికి సుబ్బారావు స్వామి వెండి దండన స్వామివారి శేషవస్త్రం బహుకరించి అయ్యప్ప స్వామి వీరి కుటుంబాన్ని ఎల్లవేళలా చల్లగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర గురుస్వామి, శేఖర్ గురుస్వామి, తదితర గురుస్వాములు అయ్యప్పలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ బెయిల్ రద్దు అంశం పై 24న సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ,కలంకౌంటర్ :** సీఎం జగన్‌మోహన్ రెడ్డి బెయిల్ రద్దు వ్యవహారంలో ఎంపీ రఘురామ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో ఈ నెల 24న (శుక్రవారం) విచారణకు రానుంది. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, కేసులపై విచారణ వేగవంతం చేయాలని గతంలో తెలంగాణ హైకోర్టులో రఘురామ పిటిషన్ చేశారు. దీనిపై తెలంగాణ హైకోర్టులో సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. అనంతరం రఘురామ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో ఎంపీ రఘురామ సవాలు చేశారు. ఈ క్రమంలో జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ధర్మాసనం శుక్రవారం జరిపే విచారణ జాబితాలో రఘురామ పిటిషన్‌ను చేర్చింది. పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టనుంది.

# నిజాయితీ...నిబద్ధతకు కేరాఫ్ అడ్రస్ సీఎం జగన్ : మంత్రి ఆదిమూలపు సురేష్



**ప్రకాశం,కలంకౌంటర్ :** నాలుగున్నరేళ్ళలో రాష్ట్రంలో అన్ని రంగాల్లో సాధికారత సాధించామని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయంగా అన్ని వర్గాలను చెయ్యి పట్టుకుని నడిపించామన్నారు. టీడీపీ హయాంలో ఎన్నికల సమయంలో మాత్రమే అణగారిన వర్గాలు గుర్తుకు వచ్చేవని విమర్శించారు. అన్ని కులాల ఆర్థిక స్వావలంభన కోసం సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సీఎం జగన్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకే సాధికారిక యాత్ర చేపట్టారు. ఏపీ పథకాలు పొరుగు రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయన్నారు. రాబోయే రోజుల్లో సరైన నిర్ణయం తీసుకుని జగన్ మరోసారి సీఎంను చేసుకోవాలని కోరారు. నిజాయితీ, నిబద్ధతకు కేరాఫ్ అడ్రస్ సీఎం జగన్ అని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఐక్యరాజ్య సమితిలో ప్రసంగించే స్థాయికి వెళ్ళారంటే అది సీఎం జగన్ ఘనత అని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం మళ్లీ వస్తే దళితులకు మనుగడ ఉండదు

- మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత కొండ్రు మురళి



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** వైసీపీ ప్రభుత్వం మళ్లీ వస్తే దళితులకు మనుగడ ఉండదని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత కొండ్రు మురళి అభిప్రాయపడ్డారు. టీడీపీ కార్యాలయంలో దళితులపై దమన కాండకు నిరసనగా దళిత శంఖారావం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ్రు మురళి మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శించారు. ఎస్సీలకు మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు తప్ప వాటికి నిధులు కేటాయించలేదని విమర్శించారు. సీఎం జగన్ ఇంటర్మీడియట్ కూడా చదవలేదని, జగన్‌వన్నీ దొంగ సర్టిఫికెట్లేనని ఆరోపించారు. దళితులను అభివృద్ధి చేయాలన్న తపన ఉన్న వ్యక్తి చంద్రబాబు అని చెప్పుకొచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగాయని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్.రాజు అన్నారు. వైసీపీ ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వం. దళిత ద్రోహి సీఎం జగన్. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ద్రోహం చేస్తూ రాష్ట్రంలో వైసీపీ సామాజిక సాధికార యాత్రలు చేస్తోంది. వైసీపీ చేస్తుంది సామాజిక న్యాయ యాత్ర కాదు.. అన్యాయ యాత్ర. సీఎం జగన్ దళితులను విద్యకు, ఉద్యోగాలకు దూరం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌కు దళితులు తగిన బుద్ధి చెబుతారు. దళితుల పంతం వైసీపీ అంతం అనే నినాదంతో ముందుకు వెళ్తామని ఎంఎస్.రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రకాశం లో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ కార్యశాల



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో వారం రోజుల పాటు సెకండ్ ఇయర్ బీటెక్ ఈసీఈ విద్యార్థులకు జరిగిన పిసిబి డిజైన్ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం ఈ బుధవారం జరిగింది.విశిష్ఠ సంస్థ డైరెక్టర్ సాందీప్ మాట్లాడుతూ ప్రకాశం ఈసీఈ విద్యార్థులు వర్క్ షాపు లో చూపిన అంకితభావం తనను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. తాము నేర్చుకున్న పరిజ్ఞానంతో సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను రూపొందించి మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. ఇందులో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే తగిన సహకారాన్ని అందిస్తామన్నారు.సెకండ్ ఇయర్ స్థాయిలోనే తమ విద్యార్థులు రూపొందించిన పిసిబి ప్రాజెక్టు లు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సమాజానికి ఉపయోగపడే వినూత్న ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రీయ దేశీయ స్థాయి పోటీలలో వాటిని ప్రదర్శించి కళాశాలకు కీర్తి ప్రతిష్టలను తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్క్ షాప్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ, యాజమాన్యం విద్యార్థులకు అందిస్తున్న వర్క్ షాప్స్, సెమినార్స్, మినీ ప్రాజెక్ట్స్ ఒక వరం అన్నారు. వాటి ద్వారా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు.

# ఐ.ఓ.సి పెట్రోల్ బంక్ ఘనంగా ప్రారంభోత్సవం





**మచిలీపట్నం,కలంకౌంటర** : గోల్డ్ ప్రిన్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీ స్ అధినేత చలమలశెట్టి నరసింహారావు మరో వ్యాపార రంగంలో అడుగు పెట్టారు. గూడూరు రోడ్ లో రామరాజు పాలెం పరిధిలో నేషనల్ హైవే ప్రక్కన ఐ ఓ సి బంక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఐ ఓ సి ఎల్ రిటైల్ హెడ్ ఏ వి అనిల్ కుమార్, సిటీ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కోట నరేంద్ర, చార్టర్డ్ అకౌంటెంట్ చిలకమర్రి శేషాచార్యులు, విజయవాడ యాక్సిస్ బ్యాంక్ నుంచి పట్నాల శ్రావణ్ కుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.





# దెబ్బ మీద దెబ్బతో దిక్కుతోచని స్థితిలో వైసీపీ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి,కలంకౌంటర్** : దెబ్బమీద దెబ్బతో వైసీపీ దిక్కుతోచని స్థితిలో పడిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. టీడీపీ 'బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంతో వైసీపీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తమ అధినేత చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో సీఎం జగన్, వైసీపీ గ్యాంగ్ అసహనంతో ఏం మాట్లాడుతున్నారో తెలియని స్థితికి చేరారని విమర్శించారు. గడప గడపకూ వెళ్లిన వైసీపీ నేతలను ప్రజలు తరిమి తరిమి కొడుతున్నార న్నారు. భవిష్యత్తులో తాము అందించే పథకాల గురించి చెబుతుంటే వైసీపీ నేతలకు ఎందుకంత అసహనమని ఓ ప్రకటనలో ప్రశ్నించారు.



**ఎందుకంత కోపం, అక్కసు? :** ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తామంటే ఎందుకంత కోపమని నిలదీశారు. చదువుకునే ప్రతి బిడ్డకూ రూ.15 వేలు ఇస్తామంటే ఎందుకంత అసహనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటా మూడు సిలిండర్ల హామీపై ఎందుకంత కడుపు మంటని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి హామీపై ఎందుకంత నిరుత్సాహమ న్నారు. అన్నదాతకు రూ.20 వేలు ఇస్తామంటే ఎందుకంత అక్కసని ఆక్షేపించారు. బీసీలకు రక్షణ చట్టం తెస్తామంటే బరితెగింపు మాటలేలా? అని ప్రశ్నించారు. ఇంకెన్నాళ్లీ తప్పుడు ప్రచారాలతో కాలం నెట్టుకొ స్తారని మండిపడ్డారు. జగన్ రెడ్డిలా ప్రజల వ్యక్తిగత డేటా తెదేపా సేకరించడం లేదన్నారు. వాలంటీర్లతో వివాహేతర సంబంధాల గురించి ఆరా తీసిందెవరని నిలదీశారు. సమాచారాన్నంతా రామ్ ఇన్ఫోటెక్ కంపెనీకి దోచిపెట్టిందెవరని దుయ్యబట్టారు. 2024 ఎన్నికల తర్వాత వైసీపీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేయడం తథ్యమని అచ్చెన్న ధీమా వ్యక్తం చేశారు.

**అమాయకులపై ప్రతాపమా? :** మరోవైపు, అనంతపురంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ చంద్రశేఖర్ రెడ్డిపై తాడిపత్రి సెబ్ పోలీసుల దాడిని అచ్చెన్న ఖండించారు. అక్రమ మద్యం సరఫరా చేసే వారిని వదలి అమాయకులపై ప్రతాపం చూపటం ఏంటని ప్రశ్నించారు. ముద్దాయి ఎవరో తెలియకుండా పోలీసులు దాడి చేయడం సెబ్ పనితీరుకు అద్దం పడుతోందని విమర్శించారు. గాయపడిన చంద్రశేఖర్ రెడ్డికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఘటనకు భాద్యులైన సెబ్ పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన పాండురంగ స్వామి ఉత్సవాలు





**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర** : తొలిరోజు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన వైసీపీ యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి ( కిట్టు ), నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ. మేళతాళాలతో స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పణ. పట్టువస్త్రాలు సమర్పించిన తర్వాత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న పేర్ని కృష్ణమూర్తి, మేయర్ వెంకటేశ్వరమ్మ. ఉత్సవ ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న పేర్ని కృష్ణమూర్తి , మేయర్.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు , పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# రేషన్ అందించే వాహనాలపై ప్రధాని ఫోటో పెట్టాలి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ కి, రాష్ట్ర ప్రజలకు ఉచిత బియ్యం ఇస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోటో ను రేషన్ వ్యాన్ల పై వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మెమొరాండం అందజేసిన బీజేపీ, బి జే వై ఎం నాయకులు.

# జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో మేయర్





**మోపిదేవి,కలంకౌంటర్ :** 12 వ డివిజన్‌లి రైల్ పేట నందు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ చిటికిన వేంకటేశ్వరమ్మ , డిప్యూటీ మేయర్లు శీలం భారతి , మాడపాటి విజయలక్ష్మి , మాజీ డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత, వైసిపి యువ నాయకుడు యూత్ వింగ్ జోనల్ ఇంఛార్జి పేర్ని కృష్ణమూర్తి , పలువురు కార్పొరేటర్లు , వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి వీడి వైసీపీలో చేరిక



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు మండలంలోని ఓగూరు గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన కసుకుర్తి తిరుపతి, బల్లికూర వెంకట రావు కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ వీడి వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరిని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరి సిఫార్సు లేకుండా నేరుగా ఏ పని ఉన్న చేయించుకోవచ్చని వారికి సూచించారు. మాకున్న బలానికి అదనకు బలం తోడవుతుందని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చీమల వెంకట రాజా, దగ్గుమాటి కోటయ్య తదితరులు ఉన్నారు.






Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com